# పాల్ గాగిన్ చిత్రాలు



టహటీయన్ దేవత - పర్వదినం రోజున



ఎరీరియా - దక్షిణ సముద్ర దీవుల్లో ప్రశాంత జీవులు

సంపుటి : 6
సంచిక : 2
మే : 2006

# రచన
ఇంటింటిపత్రిక

పేజీలు : 100
వెల : రూ. 20/-

ముఖచిత్రం : **స్వీయచిత్రం - పాల్ గాగిన్ (1889)**



చిరునామా:1-9-286/3, విద్యానగర్ (రాంనగర్ గుండు దగ్గర), హైదరాబాద్-500044. ఫోన్:(ఆ):27071500 (ఇ): 27077599
*email : rachanapatrika@hotmail.com, talpasai@rachana.net* *www.rachana.net*



సంపాదకీయం..... 5


## కథలు


అనువాద కథ :: షెర్లాక్ ... 22
- మళయాళం : యం.టి. వాసుదేవన్ నాయర్
తెలుగు : రంగు చక్రపాణి

చదువు ముద్ద పెట్టదూ...? - ఎ. సువర్ణ ... 30

కథాప్రహేళిక :: బ్లేడు ముక్క ... 40
- జొన్నవిత్తుల శ్రీరామచంద్రమూర్తి

కథాపీఠం :: కార్ కార్ - బోడపాటి రమేష్ ... 66

యుద్ధకాండ - శారద ... 80

కథాప్రహేళిక :: బోడి ఎల్లావు (చాలా పెద్ద కథ)
- ముప్పిడి ప్రభాకరరావు ... 86


## అక్కడక్కడక్కడా


కార్టూన్లు


## ప్రత్యేక రచన


విషాద స్వప్నాల్లో జీవించిన అమరశిల్పి - పాల్ గాగిన్
- కస్తూరి భాస్కరరావు ... 12


## శీర్షికలు


ఉత్తర రచన ... 6

పజిలింగ్ పజిల్ ... 8

నిర్వహణ : సత్యం మందపాటి

మూడు ప్రశ్నలు - ఒకే సమాధానం ... 11

అమెరికా కీలుబొమ్మ పదాలు - డా. వేద ... 14

అమెరికా ఆటవెలది కబుర్లు - నిశాపతి ... 39

ముళ్ళకుర్చీలు - ఎలక్ట్రాన్ ... 60

సాహితీవైద్యం - వసుంధర ... 72

రచనాసమీక్ష ... 94


## సీరియల్ రచనలు


కలలు కాజేయకు... - శ్రీఉదయిని... 15

వీర విక్రమార్కుము (అను)
బొమ్మలు చెప్పిన కథలు - పాలెపు బుచ్చిరాజు... 35

ఆ తోటలో ఆరాధనాలయం - వసుంధర... 48

అమెరికాలక్షేపం - వంగూరి చిట్టెన్ రాజు... 95


వచ్చే సంచికలో...

కథకులు :: పొత్తూరి విజయలక్ష్మి; శ్రీవిరించి; వసుంధర; బి.వి. రమణారావు మొ॥

ప్రత్యేక రచన :: **నేటి కథ** :: కవనశర్మ

**సలహాదార్లు**

కాళీపట్నం రామారావు
కవన శర్మ
అత్తలూరి నరసింహారావు
వసుంధర
కోడూరి శ్రీరామమూర్తి
కేతు విశ్వనాథరెడ్డి
డా. ఎన్. సురేంద్ర
వై. రాంబాబు & శాయి
డా. డి.వి.ఆర్. పూషా



**మార్కెటింగ్**

శాండిల్య మార్కెటింగ్
5-4-670, నాంపల్లి స్టేషన్ రోడ్,
హైదరాబాద్-500001
ఫోన్:24614641, 24602491

***సంపాదకుడు***

వై.వి.యస్.ఆర్.యస్.తల్లశాయి

***అసోసియేట్ ఎడిటర్***

'హంసలేఖ'

***The Only Magazine Administered by Writers***

## 'పంకజాక్షి' - 'పద్మనయన'

ఇవి ఇదివరలో మనకు తెలిసినవి. అందంగా, ఆహ్లాదకరంగా కళ్ళు గల భామలను ఇలా పిలవడం ఆనవాయితీగా వస్తోంది. ఈనాడు ఈ విశేషణాలకి మరొకటి తోడయింది. ఆ కథా కమామీషూ ఏమంటే –

ఓ మిత్రుడు మరో మిత్రుని ఇంటికి వెళ్ళినప్పుడు వాళ్ళబ్బాయితో తెలుగులో మాట్లాడ్డానికి ప్రయత్నించగా ఆ కుర్రాడు చక్కగా తెలుగులో సమాధానాలు చెప్పాడట. సంతోషం పట్టలేని మిత్రుడు, "పద్మనయన అని ఎవర్ని అంటారు బాబూ?" అనడిగాడట. ఆ కుర్రాడు, "అదేం పోలిక – అలాంటి వాళ్ళెవరూ ఉండరు. 'గుమ్మడిపూనయన' లుంటారు" అని గడుసుగా సమాధానం చెప్పాడట. బిత్తరపోయిన ఆ మిత్రుడు ఆ గడుగ్గాయి తండ్రిని వివరణ కోరాడుట. అందుకాయన, "నీకు తెలుసుకదోయ్ మా ఆవిడ టి.వి.సీరియల్స్‌లో నటిస్తుందని. అలా ఆ వేషాలు వేసీ వేసీ ఆవిడ కళ్ళు గుమ్మడిపూలయ్యాయి. ఇంట్లోనూ ఆ కళ్ళను మామూలుగా చేయలేకపోతోంది. అందుకే తమాషాగా 'గుమ్మడిపూనయన' అంటూంటానావిడని. అది మా వాడు పట్టేశాడు" అని నవ్వుతూనే చెప్పినా ఆయన కళ్ళలోని విషాదం తొంగి చూడ్డం, ఈ మిత్రుని దృష్టికి గోచరించకపోలేదు. 'పాపం! పూర్ ఫెలో' అనుకున్నాడు.

పూర్వం మగ రాక్షసులతో బాటుగా ఆడ రాక్షసినిలకు కూడా భయంకరమైన కోరలుంటాయని విన్నాం. కాని వాళ్ళ కళ్ళనెవరూ వర్ణించకపోవడం ఈనాటి టి.వి. సీరియల్ నిర్మాతల అదృష్టం. ఆ కళ్ళను వీక్ష్యూహించి సీరియల్ నటీమణులకు అతికించి, కోరలు పీకించేశారు. కానీ ఆ చూపుల్లో విషజ్వాలల్ని నింపేశారు. అయినా ఆ విషపు చూపుల ముందు కోరలు వెలా తెలా పోతాయి గదా!

ఈ సంచికలో 'అమెరికాలక్షేపం' శీర్షికలో 'మార్కెట్ సర్వే' కథ చదువుతారు గదా! అందులో 'టి.వి. తెలుగు' గురించి మాంఛి అస్త్రాలున్నాయి. అన్ని అస్త్రాలను సంధించిన రచయిత వ్యంగ్య రచనా వైభవాన్ని చూసి నవ్వుకుంటాం. అయితే అందులో రచయిత ఆవేదనని పసిగట్టిన వారు కనీసం ఓ రోజైనా తెలుగు టి.వి. ఛానల్స్ చూడకూడదనే నిర్ణయానికొస్తే రచయిత ఆవేదనకు కొంత సార్థకత ఏర్పడుతుంది. తెలుగు భాషా ఉద్యమకారులు చాలాసార్లు టి.వి. ఛానెల్స్‌లో 'తెలుగు భాషాభివృద్ధి', 'తెలుగును కాపాడుకుందాం'; 'తెలుగుకు ప్రాచీన భాషా హోదా'లాంటి కార్యక్రమాల్లో పాల్గొంటూ ఉంటారు. అన్ని విషయాలూ మాట్లాడతారు. కానీ 'టి.వి. ఛానెల్స్ తెలుగు' గురించి ఒక్క మాట కూడా తూలరు. ఎందుకనిట? ఏం బేతాళా నీకేమైనా తెలుసా?... అదిగో సమాధానం తెలిసీ చెప్పలేక పారిపోతున్నావా? అయితే నిన్నింక 'బేతాళా' అని కాక 'భేతాళా' అని పిలుతురు గాక!!!




తెలుగు సాంఘిక నాటకం గురించి డి.యస్. యన్. మూర్తి గారి ప్రత్యేక రచన విశ్లేషణాత్మకంగా సమగ్రంగా వుంది. ఇబ్సన్ మోలియర్ అనువాదాలూ అనుసరణలు గురించి బాగా వ్రాసేరు. వ్యాసరూపంలో ఉదహరించనివి నాకు తెలిసిన మరికొన్నింటిని గూర్చి రాస్తాను.

ఇబ్సన్ రచన ఆధారంగా బలిజేపల్లి రాఘవరావు 'వసతి గృహం' భారతిలో అచ్చయింది. అలాగే మోలియర్ ఆధారంగా గణపతిరాజు అచ్యుతరామరాజు గారి 'వినాయకుడి పెళ్లి' ప్రజామతలో సీరియల్‌గా వచ్చింది. గొగోల్ నాటకం ముగ్గురు తెలిగించారు.

1. రెంటాల గోపాలకృష్ణ 'ఇన్‌స్పెక్టరు జనరలు'
2. సోమంచి యజ్ఞన్నశాస్త్రి 'మహానుభావులు'
3. బెల్లంకొండ రామదాసు 'ఆకాశరామన్న'

వ్యాసకర్తకి యివి తెలియదని కాదు, వారే చెప్పినట్టు మరిచిపోయి వుండొచ్చు.

**– ఆర్. గౌరీపతిశాస్త్రి** (విశాఖ)

'రచన' ఇంటింటి పత్రికలో శ్రీ శాయిగారు నిర్వహిస్తున్న సంపాదకీయం అమూల్యమైనది. సాహిత్యమంటే అభిరుచి లేనివారికి, అభిరుచిని కల్పించి పత్రిక చేతికి రాగానే ముందుగా సంపాదకీయం చదవందే పత్రికను చదవడం, అన్ని శీర్షికలు పూర్తిగా అర్థం చేసుకోవడంలో ప్రేరణ కల్గిస్తుంది. సాహిత్యాభిరుచి గల వారి ఉద్వేగం చెప్పనే అక్కర్లేదు...' కథాపీఠం, కథాప్రహేళిక, సాహితీవైద్యం, రచనా సమీక్ష 'రచన' పత్రికకు ఆయువు పట్టులు.

*"వీరవిక్రమార్కము (అను) బొమ్మలు చెప్పిన కథలు"*లో నాకు తెలియని చాలా, చాలా విషయాలు తెలుసుకోగలుగు తున్నాను.

**– ఎ. హరికుమార్** (నాగపూర్)

*'నేను మెచ్చిన కథ'* శీర్షికకు నేను పంపిన విశ్లేషణలకు బహుమతులుగా పంపిన 'కథామహల్', 'జ్యేష్ఠ కథలు' అందుకున్నాను. కృతజ్ఞతలు. దశాబ్దాల క్రితం హైస్కూలులో అందుకున్న (వ్యాసరచన పోటీలో) ప్రథమ బహుమతి తాలూకు స్మృతులు మనసులో మెదిలాయి. మామూలు స్థితికి రావటానికి సమయం పట్టింది. రచయిత్రిని, వ్యాసకర్తను కాను. మనస్సులోని భావాలకు అక్షరరూపం యివ్వాలనే తాపత్రయం, అవకాశం కల్పించిన 'రచన' పత్రికకు, సంపాదకులకు వందనములు.

**– ఆర్. ఇంద్రావతి** (విజయవాడ)

*'రచన'* ద్వారా మీరందిస్తున్న కథలు శీర్షికలు చాలా బాగుంటున్నాయి. ఎన్నో వ్యయప్రయాసల కోరుస్తూ గూడ నాణ్యతను తగ్గించకుండా మామూలు వెలకే అమూల్యమైన 'రచనను మా కందిస్తున్నందులకు మీకు మా ధన్యవాదాలు. ఇలాగే యింకా బాగా మీరు ఈ పత్రికను అలంకరించి మా ప్రవాసాంధ్రుల్ని గూడ అలరించాలని మా అభిలాష. 'పజిలింగ్ పజిల్' మెదడుకి మేత లాగా పనిచేస్తోంది. ఇంక కాస్త కష్టతరంగా ఉంటే బాగుంటుందేమోననిపిస్తోంది. మరి మీరేమంటారు.

**– శ్రీమతి సుసర్ల వాణీరావు** (ముంబై)

ఏప్రిల్ 'రచన'లోని ఆనందకృష్ణగారి *'మురళీ–ఏప్రియల్ ఒకటీ'* కథ చదువుతూ వుంటే నాలుగు దశాబ్దాల వెనుక హాస్టల్ విద్యార్థులు ఊసుపోక చేసే అల్లర్ల పర్యవసానం ఒకొక్కప్పుడు యువకుల జీవితం ఎట్లా మారుతుందో గుర్తు చేసింది. కథకు ఆ రోజుల్లో "బాపు"గారి చిత్రం నిండుగా వుంది. పి.ఎస్.రావు గారి *"అంతేలే వృద్ధుల బ్రతుకులు"*లోని +, – గుర్తుల వివరణ, కాశీమజిలీ కథలాంటి ముగింపు కొత్త పంథాలో నడిచింది. 19వ పేజీలో శ్రీ రాచర్ల మురళీ మోహనరావుగారి మరణం తేది: 5.7.2006 అచ్చు తప్పుగా పడినట్లుంది.

**– కవికొండల సూర్యనారాయణ** (హైదరాబాద్)

*(పురస్కార ప్రదాతలు పంపిన వివరాలను అలాగే ప్రచురించడం జరిగింది. ఆ పొరపాటును గమనించకపోవడం మా పొరపాటే! వచ్చే ఏడాది సవరించుకుంటాం. –సం॥)*

శివుడే దాత, శివుండె భోక్త, శివుడే ప్రత్యక్ష దైవమ్ము అని ఆసాంతం నమ్మే మనకు ఆరాధ్యదైవమని శివపార్వతుల ప్రమథగణ సమాలంకృతమై ముఖ చిత్రంగా దర్శనం చేయడం నిజంగా సమయోచితంగా ఉంది. జన్మకోశివరాత్రి, ఏడాదికో శివరాత్రి వచ్చినా – పాడిపంటలతో, కళకలలాడే పల్లెలు – కాస్త విశ్రాంతిగా మనసును భగవంతుని వైపు మళ్ళించి సరదాగా ప్రభలు కట్టుకొని దైవదర్శనం చేసికొని ఆనందపడుతూ తృప్తి చెందే పండుగ దినాలు మనవి. 'తెలుగు సాంఘిక నాటకం – పరిణామం' చక్కని వ్యాసం. నడుం విరిగి కూలబడ్డ నాటకరంగం మళ్ళీ పునర్వైభవాన్ని పొందగలగాలంటే కళపై దృష్టి గలిగిన ప్రతివారూ నడుం కట్టవలసిన వుంది.

'ఇడియట్' బాక్సుల ముందు కూర్చుని కన్నీళ్ళు కారుస్తూ – ఉద్వేగానికి లోనయి – అంతర్గతంగా అనారోగ్యానికి పాలవుతున్న మనకు – మన ప్రాచీన కళావైభవాలపై దృష్టి మరలాలి. న్యూయార్కులో, 'హడ్సన్' వీధిలో ప్రతి నిత్యం నాటకాలు జరుగుతూ వుండడం – అవి టిక్కెట్లు కొనీ ప్రేక్షకులు చూడగలగడం విని చాలా ఆనంద పడ్డాను. అలాంటి వైభవం మనకూ రావాలని కోరుకుంటున్నాను. మిగతా కథలన్నీ బాగున్నాయి. నిశాపతిగారి కబుర్లు – స్వీయానుభూతి వివేషాలనందిస్తుంది.

**– రావెల పురుషోత్తమరావు** (గుంటూరు)

మీరు పంపిన *'కథామహల్', 'జ్యేష్ఠ కథలు'* అందాయి. నేను రాసిన *"నేను మెచ్చిన కథలు"*కు విశ్లేషణ మీకు నచ్చి బహుమతిగా పంపిన పుస్తకాలు అందుకుని నేను పొందిన ఆనందం వర్ణనాతీతం. నిజంగా లక్ష రూపాయల లాటరీ తగిలినంత ఆనందం. అడపాదడపా నేను రాసే ఉత్తరాలు, సూచనలు మీరు మన 'రచన'లో ప్రచురిస్తూ మాకు మా ఆత్మీయ పత్రికను మాకు ఎంతో దగ్గరకి తీసుకువస్తారు. నిజంగా మీ కృషి ముదావహం. 'రచన' వంటి పత్రికను ప్రస్తుత పిచ్చి పోకడలు ఎక్కువగా ఉన్న రోజుల్లో ఇంత కాలం నుంచి విజయవంతంగా నడిపించడం, అందులో మీ శ్రమ, కృషి శ్లాఘనీయం. ఏవైనా మేగజైన్స్ చదివినప్పుడు చదివి పక్కన పడేస్తాం. కాని 'రచన'లో పాఠకులకి ఇదేదో మన సొంత పత్రిక, మనం ఇందులో పాలుపంచుకుంటున్నాం అన్న ఫీలింగ్ కలుగుతుంది. ఆ ఆత్మీయతను ఒక పత్రిక ద్వారా పాఠకులకు కలిగించడం నిజంగా విశేషం.

మీరు పంపిన పుస్తకాలపై ఒక మెరిట్ సర్టిఫికెట్‌లాగా మీరు పంపిన స్లిప్ చాలా ఆనందింపచేసింది. చిన్నప్పుడు కాలేజ్‌లో, స్కూల్‌లో లిటరరీ ఈవెంట్స్‌కి బుక్స్ ప్రైజ్‌గా ఇస్తే దాని మీద సర్టిఫికెట్ ఫిక్స్ చేసేవారు. ఆనాటి ఆనందం మళ్ళీ కలిగింది. ఎంతమందికి చూపించుకున్నానో – గర్వంతో కాదు, ఆనందంతో. ఏనీహౌ 'రచన' అంటే ఒక చదివి పక్కన పడేసే మేగజైన్‌లా కాకుండా మా ఇంట్లో వ్యక్తిలా అనిపిస్తుంది నాకు.

**– దంటు జగదీశ్వరి** (అమలాపురం)

---

**కథాపీఠం పురస్కారం పరిశీలనకై కథలకు ఆహ్వానం!**

*ప్రతినెలా ఒక కథకు 'కథాపీఠం' పురస్కారం (రు.1,116/-) అందజేస్తున్నాము. పాత, కొత్త రచయితలన్న తేడా లేకుండా నిర్దేశించుకున్న కొన్ని ప్రమాణాలకు అనుగుణంగా ఉన్న కథలను ఎంపిక చేస్తూ వస్తున్నాము. కొంతకాలంగా 'ఈ శీర్షికకు ప్రత్యేకంగా కథలు పంపవచ్చా?' అని కొందరు రచయితలు అడుగుతూ వస్తున్నారు. తప్పకుండా! 'కథాపీఠం' పురస్కారానికి తగినవనుకున్న కథలను రచయితలు ప్రత్యేకంగా పంపవచ్చు. పురస్కారానికి సరిపోవనుకున్న కథలను సాధారణంగా ప్రచురించడానికి ఇష్టపడేవారు మాత్రమే ఈ శీర్షికకు కథలు పంపాలి. హామీపత్రం, స్టాంపులంటించి స్వంత చిరునామా గల కవరు జతచేయడం వంటి నిబంధనలు మామూలే!*

*మంచి కథలకు పురస్కారం ఇవ్వాలనే మా అభిలాషకు రచయితల సహకారం లభిస్తుందనే మా నమ్మకం!*

– సంపాదకుడు

# మళ్ళీ కుర్చీలు శిక్షణ = x1, x45, x65



ఎలక్ట్రాన్

కథ పేరు చూసి విస్తుపోవద్దు. ఆసాంతమూ చదివితే మీకే అర్థం అవుతుంది. డిగ్రీలు సక్రమంగా సంపాదించినవైతే కొన్ని పరిమితులలో జ్ఞానానికి పునాదులు వేస్తాయి. అయితే పరిశ్రమల్లో పురోగమించిన సాంకేతిక విజ్ఞానానికీ, ప్రాథమికంగా చదువు ద్వారా సాధించిన శాస్త్ర విజ్ఞానానికీ సర్వసాధారణంగా అంతగా పొంతన ఉండదు. దీనికి బలమైన కారణం – విశ్వ విద్యాలయాలకీ, పరిశ్రమలకీ మధ్య సరైన అవగాహన లేకపోవడం. ఈనాటి సిలబస్ ఏళ్ళ దాకా మారదు కాని, నిన్నటి సాంకేతిక పరిజ్ఞానం ఈ రోజుకి పాతదైపోతోంది! శీఘ్రగతిలో మారిపోతున్న ఈ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉద్యోగులు అవగాహన చేసుకోవడం కోసం, నిత్య శిక్షణా కార్యక్రమాల అవసరం ఎంతైనా ఉంది. యిది అన్ని రంగాలకూ వర్తిస్తుంది.

నాణ్యత గల ఉత్పత్తుల లక్ష్యసాధన కోసం – కొత్తగా చేరిన ఉద్యోగులకి ప్రారంభ శిక్షణా, పాత ఉద్యోగులకి పునశ్చరణ లేదా ఆధునిక శిక్షణ యిచ్చి, వారి స్థాయిని ఎప్పటికప్పుడు పెంపొందించే ప్రయత్నంగా ప్రతీ పెద్ద పరిశ్రమ యొక్క మానవ వనరుల శాఖా, శిక్షణా కార్యక్రమాలను చేబడుతుంది. పరిశ్రమ లేదా సంస్థల కేంద్ర స్థానాల్లో మొదటి, రెండవ తరగతి ఆఫీసర్ల నిమిత్తమై పెద్ద ఎత్తునా, దేశవ్యాప్తమైనప్పుడు ప్రాంతీయ కేంద్రాలలో మూడు, నాలుగు తరగతులకు చెందిన స్థానిక ఉద్యోగుల కోసం కాస్త చిన్న ఎత్తునా శిక్షణాలయాలు నెలకొల్పబడ్డాయి. పాలనా యంత్రాంగంలో శిక్షణ అనేది ఒక ముఖ్యమైన అంశం. ఈ ధ్యేయం మంచిదే కాని–

"సర్! జనరల్ మేనేజర్ రఘువీర్ సూద్ రాజకీయ నేతల ద్వారా చాలా ఒత్తిడి తీసుకువస్తున్నాడు. సూద్ మాటిమాటికీ సెలవు పెట్టి కాని, టూర్ల మీద కాని ఢిల్లీ పరుగెత్తుకుపోతున్నాడనీ, అందుచేత అక్కడ ప్రాజెక్ట్ వ్యవహారాలు దెబ్బతింటున్నాయని ఈశాన్య ప్రాంతపు 'రీజియనల్ డైరెక్టరు' మిశ్రా నాలుగైదుసార్లు ఫోన్ చేశాడు," అన్నాడు మానవ వనరుల శాఖ మెంబరు.

"పుట్టి పెరిగిన ఊళ్ళలో కంపెనీ కేంద్రాలూ, శాఖలూ ఉంటే యిదే చికాకు! ఏం చేద్దామంటారు?" – ఛైర్మన్ ప్రశ్నించాడు.

"అతన్నిక్కడ ఢిల్లీలో మన కేంద్ర శిక్షణా విభాగానికి బదిలీ చేస్తే బావుంటుంది" అన్నాడు మెంబరు కాస్త నసుగుతూ.

"ప్రస్తుతం యిక్కడ శిక్షణా కేంద్రంలో స్వతంత్రంగా పని చేస్తున్న డిప్యూటీ జనరల్ మేనేజర్ డాక్టర్ రాజు గొడవ పెడ్తాడేమో?" – ఛైర్మన్ సందేహం వెలిబుచ్చాడు.

"అతను తన మెయిన్ స్ట్రీమ్ లేబొరేటరీస్‌కి వెళ్ళిపోవాలని ఎంత కాలంగానో అంటున్నాడు."

"సూద్ మెకానికల్ డివిజన్ కదా? ఎందుకైనా మంచిది – మీరీ విషయంలో కాస్త మెంబర్ టెక్నికల్‌తో మాట్లాడి కాయితం పెట్టండి. ఆయన అంగీకారం లేకుండా ఈ బదిలీ చేస్తే బావుండదు!" అన్నాడు ఛైర్మన్ మరో ఫైల్లోకి తల దూరుస్తూ.

సరిగ్గా వారం రోజుల తర్వాత మానవ వనరుల శాఖ మెంబరు సూద్‌కి టెలిఫోన్ చేసి అభినందనలు తెలియజేశాడు.

"కంగ్రాచ్యులేషన్స్! నీ పని జరిగిపోయింది. ఢిల్లీకి రాగానే మందు పార్టీ యివ్వాలి!"

"మా టెక్నికల్ మెంబరూ, ఛైర్మనూ సులువుగా ఒప్పుకొన్నారా?" – సూద్ ప్రశ్నించాడు.

"యిద్దరికీ చాలా నచ్చచెప్పవలసి వచ్చింది. ఏమైతేనే పని జరిపించేశాగా!" అన్నాడు మెంబరు ఫోన్ పెట్టేస్తూ. సూద్‌ని గురించి కొన్ని నిజాల్ని చెప్పి, కార్యాన్ని కాస్త సానుకూలం చేసిన సంగతి మట్టుకు చెప్పలేదు!

పశ్చిమ ప్రాంతం ప్రాజెక్ట్‌లో సైన్సు విభాగం అధినేత జి.ఎమ్. విజయ గుప్తా సెల్‌లో పనిచేస్తున్న అరుణ్ గోవిల్ ట్రైనింగ్ ఫైలు పట్టుకొని గదిలో ప్రవేశించాడు.

గుప్తా గోవిల్‌ని చూస్తూనే, "ఆ నీలం రంగు ఫోల్డర్‌తో అడుగు పెడ్తున్నావంటే ఒళ్ళు కంపరమెత్తుతుంది. సరే, తప్పదు కదా? వచ్చి కూర్చో," అన్నాడు. అంటూనే బల్ల కింద నున్న స్విచ్ నొక్కి బయటనున్న ఎర్రటి బల్బుని వెలిగించాడు.

"సర్! కోర్స్ నెంబరు ఎఫ్.–01 అంటే 'ఫైనాన్స్ ఫర్ నాన్ ఫైనాన్స్ ఆఫీసర్స్' (విత్త శాఖలో పనిచేయని వారికి విత్త సంబంధమైన పరిజ్ఞానాన్ని కలిగించే శిక్షణా కార్యక్రమం)18వ తారీఖు నుంచి, అంటే యింకో మూడు రోజుల్లో ప్రారంభమౌతుంది. మనం ఆ కోర్సుకి సీనియర్ కెమిస్ట్ జగదీష్ బాత్రా పేరు పంపాం. కాని యిప్పుడు.."

"అతగాడు వెళ్ళే పరిస్థితిలో లేడంటావ్,

(మిగతా భాగం పత్రికలో చదవండి)

# కార్-కార్

కథాపీఠం

> "ఏమీ లేకున్నా అన్నీ ఉన్నట్లనిపిస్తే అది ఆధ్యాత్మికత. అన్నీ ఉన్నట్లున్నా ఏమీ లేనట్లనిపిస్తే అది ఆధునికత" – వసుంధర

"ఒక్కసారి దిగు" అన్నాను.

"మీతో అదే వచ్చిన చిక్కు. అన్నీ మధ్యలోనే ఆగిపోతాయి."

విసుక్కుంటూనే కిందికి దిగింది. స్కూటర్ కిక్ స్టార్ట్ చేసాను. కదలలేదు.

ఈ స్కూటర్లకి ఒక విషయం బాగా తెలుసు. మనం సర్వీసింగు గట్రా సరిగా చేయించలేదని వాటికనిపిస్తే ఇంట్లో వాళ్ళతో తమ గోడు చెప్పుకోటానికాన్నట్లు మధ్యలో ఆగి ఇలా మొరాయిస్తూ ఉంటాయి.

"మొన్నీ మధ్యనే కదా సర్వీసింగు చేయించారు."

అవునన్నట్లు తలూపాను. నిజానికి సర్వీసింగ్ చేయించి చాలా రోజులయింది. ఏదయినా శలవు రోజున మెకానిక్ కివ్వాలని చాలా రోజుల బట్టి అనుకోవడం. శలవు రోజున అనుకోని పని, అనుకున్న బద్ధకం వెరసి స్కూటర్ సర్వీసింగ్ వాయిదా పడింది.

"నా దగ్గర ఊపినట్లే మెకానిక్ దగ్గర కూడా తలూపి ఉంటారు. వాడు చెప్పిన వాటికి తలూపటమే కాని, దబాయించి చేయించుకోవడం చేతకాదు. వాడు మిమ్మల్ని మోసం చేస్తున్నాడు" – మా ఆవిడ వాక్ప్రవాహం ఆగటం లేదు.

స్కూటరయినా నయం. అప్పుడప్పుడు స్పార్క్ ప్లగ్‌లో తేడా వచ్చి ఆగుతుంది. కాని తన నోటికి అది లేకపోవడంతో మాట ఆగటం లేదు.

చిరాకెత్తి, అయితే ఇక నుంచీ నువ్వు నడుపు. నేను వెనకాల కూర్చుంటాను" అనేసాను.

అనవసరంగా అనేసానే అని నాలుక కరుచుకున్నాను. ఎందుకంటే ఆడవాళ్ళను వెనకాల కూర్చోపెట్టుకుని ప్రయాణం చేయటంలో ఉన్న 'ఇది' నడిపే వాడికే తెలుస్తుంది. పరాయి ఆడవాళ్ళయితే ఇక చెప్పనే అక్కర్లేదు.

"చాల్లెండి నేర్చుకుపోయారు. అందరూ ఇప్పటికే నన్నాడిపోసుకుంటున్నారు. మీ అమ్మగారయితే మరీనూ. ఇక స్కూటర్ కూడా నేనే నడిపితే – వద్దు లెండి. అయినా సరిగా స్కూటర్ నడపటం రాని వాళ్ళు మీరేం మగాళ్ళండీ" అన్నది కళ్ళింత చేసి.

ఒక్కసారి గతుక్కుమన్నాను. ఎవరయినా విన్నారేమోనని నా చుట్టూ చూసాను. నా అదృష్టం బాగుంది. అయినా నడివీధిలో ఒక ఆడది మగాణ్ణి పట్టుకుని – ఎంత కట్టుకున్నదయినా సరే – మీరేం మగాళ్లండీ అంటే అది ఏ కోర్టులో కూడా వేసుకోలేని పరువు నష్టం దావా?

"ఇదయినా మా నాన్న కొనిపెట్టబట్టి మీకు స్కూటరయినా అమిరింది. కేవలం మీరే కొనుక్కోవాలంటే అయ్యే పని కాదు. ఇప్పటికే దీని మీద చాలా పెట్టుబడి పెట్టారు. ఇక అమ్మేయండి. ఈ పనయినా సరిగా చేయండి" అంటూ ఉచిత సలహా ఇచ్చింది.

స్కూటర్‌కి ఉక్రోషం వచ్చింది. కిక్ కొట్టకుండానే స్టార్టయింది. ఎలాగంటే ఇంతకు ముందే చెప్పినట్లు స్కూటర్ మనసు ఆడవాళ్లకే తెలుసు. వాళ్ళ ఆలోచన్లు స్కూటర్లకే తెలుసు.

'మీ నాన్న కొనిపెట్టిన స్కూటర్ పాతదయిందని అమ్మేయమన్నావు. బానే ఉంది. మరి మీ నాన్న కొనిపెట్టిన నువ్వు' అనలేక పోయాను. అంటే ఏమవుతుందో తెలుసు. ఐక్యరాజ్యసమితి వల్ల కూడా కాదు.

"మంచి కారు కొనండి" అన్నది వెనుక నుంచి హత్తుకుంటూ అది నా మీద కలిగిన ప్రేమ వల్ల కాదు. స్కూటరు గతుకుల్లో పడింది. మునిసిపాలిటీకి జై.

గుండెల్లో కలుక్కుమన్నది.

కారు కొనటమంటే మాటలా – పెరిగే పిల్లలు, ఎదిగే ఫీజులు.

"చూద్దాంలే" అన్నాను.

"మీతో ఎప్పుడూ ఇంతే".

ఎదురుగా లారీ హారన్ హోరులో మిగతా మాటలు వినబడడం లేదు. అమ్మయ్య అనుకున్నాను. సౌండ్ పొల్యూషన్ అంటూ గొంతులు చించుకుని సభలూ గట్రా పెడతారు కానీ ఇల్లాలి పొల్యూషన్ ముందు ఏ పొల్యూషనయినా బలాదూరు.

చీర కొనుక్కుని ఇంటికి వచ్చినా ముఖం ప్రసన్నంగా లేకపోవడంతో, "చీర నచ్చలేదా లేకపోతే దోవలో ఎవరినయినా ఇదే చీరలో చూసావా" అంటూ సినిమా రాజేంద్ర ప్రసాద్ స్టైయిల్లో నవ్వాను.

(మిగతా భాగం పత్రికలో చదవండి)

బొడపాటి రమేష్




కళాతపస్వి పాల్ గాగిన్
సంస్మరణ దినం - మే 8

## విషాద స్వప్నాల్లో జీవించిన అమరశిల్పి

# పాల్ గాగిన్ (1848-1903)

"ఉదయసూర్యుని సౌందర్యకాంతులు, శిధిల నిశ్శబ్దత – క్షీణిస్తున్న పశ్చిమ దేశాల నాగరికతగా స్ఫురించాయి ఫ్రెంచి చిత్ర కారుదు పాల్ గాగిన్‌కి! అతనికి చిత్రకళ ఒక మధుర గీతాలాపన! చిత్రాల్లో కన్పించే దృశ్యాల కంటే కన్పించని మనోజ్ఞ భావాలే ముఖ్యమైనవి. ఆ అనుభూతి వర్ణాలకూ, రూపాలకూ అతీతం! అందుకే అందరిచేతా అపార్థం చేసుకోబడిన మేధావి పాల్ గాగిన్" అని ప్రఖ్యాత ఫ్రెంచి కళావిమర్శ కుడు 'ఆంద్రే బ్రెటన్' – శాపగ్రస్థుదు పాల్ గాగిన్ కళను, జీవితాన్ని సమీక్షించాడు. పాశ్చాత్య కృత్రిమ జీవితాన్ని ఏవగించుకుని సమాజానికి దూరంగా వెళ్ళిపోయాడు. విద్యాసంస్కారాలు లేకపోయినా అనాగరి కులైన ఆటవికులు అమాయకులు – కల్లాకపటం తెలియని వాళ్లు. వాళ్ళ మధ్యనే జీవించి, వాళ్ళ జీవిత శైలిని పంచుకుని బాధలే వరాలుగా భావించుకున్నాడు – కుటుంబానికి, మిత్రులకి దూరమై వాళ్ళతో కలిసిపోయాడు. చావు, పుట్టుకల అర్థాన్ని అన్వేషించడానికి ఎంతో ఆరాటపడి, చివరికి అన్ని విధాలా మోసపోయాడు పాల్‌గాగిన్!

'ఆర్లీన్స్'లో జర్నలిస్టు క్లోవిస్ గాగిన్‌కి 1848లో ప్యారిస్‌లో జూన్7న జన్మిం చాడు. తల్లి ఎలైన్ ఛాజల్ – స్పానిష్ లిథో గ్రాఫర్‌కి కూతురు. గాగిన్‌కి మూడేళ్ళ వయస్సులో కుటుంబం సముద్ర ప్రయాణం చేస్తుండగా తండ్రి మరణించాడు. తల్లి,



పిల్లలు 'లిమా' అనే గ్రామంలో నాలుగేళ్ళు గడిపారు. తర్వాత గాగిన్ 'ఆర్లీన్స్'కి వచ్చి మర్చెంట్ నేవీలో కేడట్ (నావికుడి)గా చేరాడు. ఆరీత్యా దక్షిణ అమెరికాకు ఎన్నోసార్లు వెళ్ళి వస్తూ వుండేవాడు. 1870 యుద్ధం తర్వాత ఆ ఉద్యోగం మానేసి 'బెర్టిన్'లో స్టాక్ బ్రోకర్స్ కంపెనీలో చేరాడు. అప్పుడే డేనిష్ జాతీయురాలు మెట్టే సోఫియాని ప్రేమించి పెళ్లాడాడు. ఆ రోజుల్లో చిత్రకళని హాబీగా ప్రారంభించి ఆదివారాల్లో, శెలవల్లో బొమ్మలు వేసేవాడు. ప్రఖ్యాత ఫ్రెంచి చిత్రకారులు మానే, సిజాన్, మోనే, సిస్లీ, పిస్సారో, రినాయిర్‌ల చిత్రాల్ని సేకరించేవాడు.

"జీవితంలో దారిద్ర్యం, ఆకలి, బాధలు, కష్టాలు నాకు బాగా తెలుసు – వాటికి చిన్నప్పటి నుంచీ అలవాటుపడ్డ వాడిని – కనుక ఎంతో ఆత్మవిశ్వాసం, పట్టుదల, నిర్లక్ష్యం, స్వేచ్ఛా జీవితాన్ని కోరుకున్నాను – కోరికల్నే కోరుకున్నాను! మన బాహ్యేంద్రి యాలు అన్నీ మనస్సుతోనే ముడిపడి వున్నాయి. నా ఉద్దేశ్యంలో స్పష్టమైన రేఖలు, కృత్రిమమైన గీతలూ ఉన్నాయి. ముఖ్యంగా రేఖలూ, వర్ణాలే భావాల్ని ఎంతో తృప్తి కరంగా, ఆహ్లాదంగా ప్రస్ఫుటిస్తాయి!" అని భావించేవాడు గాగిన్. అనుభూతి వాదాన్ని (Impressionism) దాటి ట్రాపికల్ ప్రకృతి దృశ్యాలు అతని కళ్ళు తెరిపించి కొత్త పోకడలు సృష్టిస్తూ, నూత్న పరిశోధన లకు దారితీశాయి.

'ఆర్లీన్స్'లో వున్నపుడే ప్రఖ్యాత డచ్ చిత్రకారుడు 'వాన్‌గో'తో పరిచయమైంది. అతని తమ్ముడు 'థియోవాన్‌గో' సహకారం తో మొదటిసారి తన చిత్రాల్ని ప్రదర్శిం చాడు. వాన్‌గోతో కలిసి కొంతకాలం జీవిం చాడు. ఇద్దరూ ఆత్మాభిమానం, పట్టుదల, మొరటుతనం వున్నవాళ్ళే కావటం వల్ల అప్పుడప్పుడూ వాళ్ళ మధ్య వాదోప వాదాలు, ఘర్షణలూ తప్పలేదు. ఒకరోజు రాత్రి వాన్‌గో ఉద్రేకంతో చేతిలో చిన్న కత్తితో ఎదురయ్యాడు! తిక్కరేగి ఆవేశంలో తన చెవిని తానే కోసి ప్రియురాలు (బ్రీతల్) కి కానుకగా పంపించాడు! చివరికి మతి చెడి పిచ్చాసుపత్రిలో చేరాడు వాన్‌గో. ఆ సంఘటన ప్రభావాన్ని భరించలేక గాగిన్ తిరిగి ప్యారిస్ వెళ్ళిపోయాడు. 'కఫే – వాల్పిని' అనే హోటల్‌లో తన కొత్త చిత్రాల్ని ప్రదర్శించాడు. స్థానిక 'సమీకరణవాదులు' (Synthesists) అంతా కలిసి పెట్టిన ఎగ్జిబిషన్ నవ్వుల పాలయింది. చాలా మంది హేళన చేశారు. నిరాశతో గాగిన్ 'బ్రిట్టనీ'కి తిరిగి వెళ్ళిపోయాడు.

గాగిన్ 1889లో చిత్రించిన 'ఎల్లో క్రైస్ట్' (Yellow Christ) ప్రత్యేక వ్యక్తిగత శైలిని ప్రకటిస్తూ, ఆధ్యాత్మిక సౌందర్యాన్ని

*(మిగతా భాగం పత్రికలో చదవండి)*

కస్తూరి భాస్కరరావు


బాల
(1945-1959)
Abroad:
US $70
(Including packing and forwarding charges by Air Mail)
1311 పేజీల నాలుగు భాగాల సెట్ : వెల. రు. 558/- (పోస్టేజి ఉచితం)
Mode of Payment: M.O. / DD drawn in favour of "Vahini Book Trust"
payable at "Hyderabad" and sent to :
1-9-286/3, Vidyanagar, Hyderabad - 500 044
Ph : 040 - 2707 1500
వాహిని బుక్ ట్రస్ట్



వాహిని బుక్ ట్రస్ట్
1-9-286/3 విద్యానగర్, హైదరాబాద్ 500044

"BALA" Children's Illustrated Monthly









# బాల (1945-1959) విహంగ వీక్షణ సంపుటి

## ఈ బృహత్ సంపుటిలోని కొందరు అక్షర శిల్పులు

న్యాయపతి రాఘవరావు (బాలన్నయ్య) న్యాయపతి కామేశ్వరి (బాలక్కయ్య)

బాపు
ముళ్ళపూడి వెంకటరమణ
ప్రభాకర్
అడపా రామకృష్ణారావు
జనమంచి రామకృష్ణ
చింతా దీక్షితులు
పేకేటి శివరాం
శ్రీవాత్సవ
శ్రీరంగం నారాయణబాబు
బుజ్జాయి
మంచాళ జగన్నాథరావు
నిట్టల శ్రీరామమూర్తి
నార్ల వెంకటేశ్వరరావు
పన్యాల
వెంకట పార్వతీశ కవులు
బి.వి.ఎస్. రామారావు
జి. రామకృష్ణారావు
వేటూరి ప్రభాకర శాస్త్రి
కనుపర్తి వరలక్ష్మమ్మ
బాలాంత్రపు వెంకటరావు
గిడుగు వేంకట సీతాపతి
వేలూరి సహజానంద
అవసరాల రామకృష్ణారావు
బాలాంత్రపు రజనీకాంతరావు

మాస్టర్ కుందు
పింగళి పరశురామయ్య
తెన్నేటి సూరి
సాలూరు రాజేశ్వరరావు
ఉత్పల సత్యనారాయణాచార్య
మల్లంపల్లి సోమశేఖర శర్మ
కొండేపూడి వ్యాఘ్రేశ్వరరావు
(స్వామి చిత్రానంద)
బొడ్డుపల్లి పురుషోత్తము
నీలంరాజు మురళీధర్
కె. సభా
శిష్ట్లా ఉమామహేశ్వరరావ్
గిడుతూరి సూర్యం
ఊటుకూరి లక్ష్మీకాన్తమ్మ
సూరిశెట్టి సాంబశివరావ్ బాల్డీ
'నానా' (వద్దాది పాపయ్య)
సెట్టి ఈశ్వరరావు
పి. భానుమతీ రామకృష్ణ
క్రొవ్విడి రామం
నండూరి రామమోహనరావు
శ్రీశ్రీ
ఆరుద్ర
మహీధర నళినీమోహన్‌రావు
చామర్తి కనకయ్య

చెరువు ఆంజనేయ శాస్త్రి
పిళ్కా సుబ్బారావు
తాపీ ధర్మారావు
గోవిందరాజు రామకృష్ణారావు
వింజమూరి లక్ష్మి
గోపరాజు సమరం
పురాణపండ రాధాకృష్ణ
ఎస్. సదాశివ
మసూనా
వాకాటి పాండురంగరావ్
ఎస్. మునిసుందరం
గోటేటి శ్రీరామారావు
నాగభైరవ కోటేశ్వరరావు
వై.ఆర్. గాంధి
వెల్లటూరి పూర్ణానంద శర్మ
బాసాని సుదర్శన రెడ్డి
శిష్ట్లా జగన్నాథం
యద్దనపూడి సులోచనారాణి
నల్లా దత్తాత్రేయులు
'లతిక'
మునిమాణిక్యం
ఎం. శంకర్రావు (బాలి)
పెద్దాడ రుక్మిణి
బి.వి. సత్యమూర్తి

**1311 పేజీల నాలుగు భాగాల సెట్ :: వెల రు. 558/- (పోస్టేజి ఉచితం)**

Abroad: US $70 *(including packing and forwarding charges by Air Mail)*

Mode of Payment: M.O./D.D. drawn in favour of "Vahini Book Trust" payable at "Hyderabad" and sent to : 1-9-286/3, Vidyanagar, Hyderabad - 500 044 Ph: 040-2707 1500
































